## అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం
# కోవిడ్ -19 జీవనోపాధి సర్వే

## తెలంగాణ (గ్రామీణ)

అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయము మరియు "సమాలోచన" అనే ఒక NGO సంస్థ కలిసి కోవిడ్ -19 మూసివేత మూలంగా ఏర్పడిన నిరుద్యోగ సమస్యలు , జీవనోపాధి మరియు ప్రభుత్వ చర్యలు ఎంతమందికి అందినవో తెలుసుకోవడానికి 329 మంది తో ఒక ఫోన్ సర్వే నిర్వహించారు.

సర్వేలో పాల్గొన్నవారిని, ఎక్కువ ప్రదేశాలు మరియు వృత్తులకు ప్రాతినిధ్యం ఇవ్వటానికి purposive నమూనా పద్ధతి ద్వారా, ఎన్నుకోవడం జరిగింది. ఈ నమూనా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహించదు. (నాట్ రెప్రెసెంటేటివ్ అఫ్ ది స్టేట్).

ఈ సర్వేలో పొందుపరచిన వివరాల సేకరణ 15-4-2020 నుండి 9-5-2020 వరకు జరిగింది. సర్వే ఫలితాల ఆధారంగా వెలువడిన రాష్ట్రస్థాయి పత్రాలలో ఇది ఒకటి.  మరింత సమాచారం ఈ వెబ్ సైట్ లో దొరుకుతుంది *cse.azimpremjiuniversity.edu.in*

## సర్వే ముఖ్య ఫలితాలు

**37%**
లాక్ డౌన్ లో జీవనోపాధి కోల్పోయారు.

**53%**
రోజువారీ కార్మికులు మరియు వ్యవసాయేతర రంగాల్లో స్వయంఉపాధి పొందుతున్నవారి ఆదాయంలో తరుగుదల.

**16%**
కుటుంబాల వద్ద ఒక వారానికి సరిపడా నిత్యావసర వస్తువులు కొనటానికి సరిపడ డబ్బు కూడా లేదు.

**58%**
కుటుంబాల్లో లాక్ డౌన్ విధించక ముందుతో పోల్చితే ఆహార వినియోగం తక్కువగా ఉంది.

**98%**
బలహీన వర్గ కుటుంబాలకు రేషన్ అందుతుంది.

**27%**
బలహీన వర్గ కుటుంబాలకు నగదు సహాయం అందలేదు.

## ప్రకటించిన సహాయక చర్యలు

సర్వేలో పాల్గొన్నవారికి సహాయక చర్యల గురించిన సమాచారం SMS ద్వారా పంపబడినది.

### కేంద్ర పభుత్వ పథకాలు

* ఏప్రిల్ నుండి జూన్ వరకు ప్రతి PHH మరియు AAY కుటుంబానికి ప్రతి నెల తలకు 5 కిలోల చొప్పున బియ్యం, కుటుంబానికి 1 కిలో కందిపప్పు ఉచితంగా ఇవ్వబడుతుంది. ఇది మామూలుగా పతి నెల ఇచ్చే రేషన్ కు అదనం.
* ఏప్రిల్ నుండి జూన్ వరకు మహిళా జన్ ధన్ ఖాతాల్లో పతి నెల 500 రూపాయలు చెల్లింప.
* పీఎం కిసాన్ మొదటి వాయిదా (2000 రూపాయలు) ఏపిల్ మొదటి వారంలో చెల్లింపు.

### రాష్ట్ర పభుత్వ పథకాలు

* ఆహార భద్రతా కార్డు ఉన్న కుటుంబాలకు తలకు 12 కిలోల బియ్యం మరియు కుటుంబానికి 1500 రూపాయల నగదు.
* క్వింటాల్ వరి ధాన్యం 1835 రూపాయల చొప్పున, క్వింటాల్ మొక్కజొన్న 1760 రూపాయల చొప్పున ప్రభుత్వం కొనుగోలు.
* ఆహార భద్రతా కార్డు లేని వలస కార్మికులకు 15 కిలోల బియ్యం, 500 రూపాయల నగదు.
* హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు 7500 రూపాయల ప్రోత్సాహక నగదు.
* మునిసిపాలిటీలు మరియు గామ పంచాయతీల్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు 5000 రూపాయల ప్రోత్సాహక నగదు.
* వైద్య & ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులకు స్థూల జీతంపై 10 శాతం ప్రోత్సాహకం.
* పేద ప్రజలకు అన్నపూర్ణ కేంద్రాలలో వండిన ఆహారం పంపిణీ.

*Source : covid19socialsecurity.wordpress.com/relief-measures*

## సూచనలు (సిఫార్సులు)

* ప్రజాపంపిణీ వ్యవస్థను అందరికీ అందే విధంగా విస్తరించి, పెంచిన రేషన్ కనీసం వచ్చే 6 నెలలపాటు అందించాలి.
* నెలకు కనీసం 7000 రూపాయల చొప్పున 2 నెలలపాటు నగదు బదిలీ చేయాలి.
* (MGNREGA ), పీఎం ఉజ్వల, PDS మరియు స్థానిక నమోదు జాబితా ఉపయోగించి నగదు బదిలీ ఎక్కువ మందికి అందేలా చూడాలి.
* పట్టణ పేదలపై పభావం చూపించే పథకాలపై ఎక్కువ దృష్టి సారించాలి.
* మధ్యస్థ కాలంలో మంరేగా (MGNREGA) ను ఎక్కువమందికి వర్తింపచేయడం, పట్టణ పేదల ఉపాధి హామీ వంటి కొత్త పథకాన్ని పవేశ పెట్టటం, సర్వజన పాథమిక సేవలపై పెట్టుబడి పెట్టటం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయవలసిన అవసరం ఉంది.

# జీవనోపాధిపై ప్రభావం

ఈ సెక్షన్ పని మరియు ఆదాయం పై లాక్ డౌన్ పభావం గురించి వివరిస్తుంది. లాక్ డౌన్ అమలు తర్వాత పని మరియు ఆదాయం వివరాల్ని సేకరించాము. ఈ వివరాలను ఫ్రిబవరి నెల వివరాలతో పోల్చి చూశాము.

చిత్రం 1: ఉపాధి కోల్పోయిన వారి సంఖ్య (వారు చేసే పనిని బట్టి) (%)

n = 268




స్వయంఉపధి పొందుతున్నవారిలో 48 శతం మంది లాక్ డౌన్ సమయంలో ఉపధి కోల్పోయారు.

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారిలో 37 శతం ఉపధి కోల్పోయారు.

బడుగు బలహీన కుటుంబాల్లో 46 శతం ఉపధి కోల్పోయారు.

పురుషుల కంటే (37%) స్త్రీలు ఎక్కువగ (38%) ఉపధి కోల్పోయారు.

చిత్రం 2: ఉపాధి కోల్పోయిన కార్మికులు (పురుషులు vs స్త్రీలు) (%)

n = 271



# కుటుంబాలపై ప్రభావం

ఈ సెక్షన్ ఆహార వినియోగం, పొదుపు, ఋణ లభ్యతపై లాక్ డౌన్ ప్రభావాన్ని వివరిస్తుంది.

చిత్రం 3: ముందు కంటే తక్కువ ఆహార లభ్యత ఉన్న కుటుంబాలు (%)

n = 255




71% బీసీ కుటుంబాలలో ఆహార వినియోగం తగ్గింది.

వలస కార్మికులపై లాక్ డౌన్ ప్రభావం అధికంగా ఉంది. 50% ఆహార వినియోగం తగ్గించుకొనవలసి వచ్చింది.

49% తమ నిత్యావసరాల కొరకు అప్పు చేయవలసి వచ్చింది.

16% దగ్గర వారానికి కావలసిన నిత్యావసరాల వస్తువుల కొనుగోలుకు సరిపడా డబ్బు కూడా లేదు.

25% మందికి వేతనాలు పూర్తిగా లేక పాక్షికంగా రాలేదు.

చిత్రం 4: లాక్ డౌన్ సమయంలో కుటుంబాల ఆర్థిక స్థితి (%)

n = 255



# ఉపశమన చర్యల అందుబాటు

ఈ సెక్షన్ ప్రభుత్వం ప్రకటించిన ఉపశమన చర్యల అందుబాటు మరియు వాటి ప్రభావం గురించి అధ్యయనం చేసింది. ఆహార ధాన్యాల రేషన్ లభ్యత, లబ్ధిదారులకు నగదు పంపిణీ, బలహీన వర్గాలకు అందిన సహాయం గురించిన వివరాలు ఈ సెక్షన్ లో ఉన్నాయి.

చిత్రం 5: జన్ ధన్ ఖాతా నగదు బదిలీ పొందిన బలహీన వర్గ కుటుంబాలు (%)




66% మందికి జన్ ధన్ ఖాతకు నగదు బదిలీ జరిగింది.

27% మందికి జన్ ధన్ ఖాతకు నగదు బదిలీ జరగలేదు.

32% మందికి జన్ ధన్ ఖాత లేదు.

98% మందికి రేషన్ అందింది.

రేషన్ అందినవరికి సరసరి 4 కిలోల బియ్యం అందింది అందింది.

చిత్రం 6: బలహీన వర్గ కుటుంబాలలో రేషన్ పొందినవారి శాతం (%)



## సర్వే కవరేజ్

ౘిత్రం 7 :ఫిబవరి నెలలో ఉపాధి కోల్పోయిన వారి శాతం (వారు చేసే పనిని బట్టి) (%)




71% పురుషులు, 29% మహిళలు.

96% హిందువులు, 2% ముస్లిం లు.

47% ఒబీసీ వర్గానికి చెందినవారు.

93% బలహీన వర్గానికి చెందినవారు (ఫిబవరి నెలలో 10000 రూపాయల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు).

## రాష్ట్రంలో జరుగుతున్న ఇతర సర్వేల ఫలితాలు

* ఇండస్ యాక్షన్ నిర్వహించిన ఫోన్ సర్వే ఫలితాలు: 5% మందికి ఆహార అవసరం ఉంది. 10% మందికి మందుల అవసరం ఉంది. 50% మంది లాక్ డౌన్ మొదలైన తర్వాత ఉపాధి కోల్పోయారు. 15% మంది అర్హత ఉన్నా ప్రభుత్వ సహాయం అందలేదు.
* కోవిడ్ - 19 పభావంపై స్వాన్ మరియు దాల్బర్గ్ అనే సంస్థ లు చేసిన అధ్యయనంలో అనేక ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణ కూడా ఉంది.

కోవిడ్ -19 పై దేశం మొత్తం లో జరిగిన అనేక సర్వేలు మరియు అధ్యయనాల వివరములు ఈ సైట్ లో ఉన్నాయి: *cse.azimpremjiuniversity.edu.in/covid19-analysis-of-impact-and-relief-measures/#other_surveys*

సందేహాల కొరకు: **Centre for Sustainable Employment, Azim Premji University**
cse.azimpremjiuniversity.edu.in | cse@apu.edu.in